## యేసు ఆదర్శ వివాహమును గూర్చి ఎక్కడ పేర్కన్నాడు?

**Key Term**
**Reference Point**
**Jesus looked to *"the beginning!"***

ప్రారంభము నుండి హీబ్రూ బైబిలులో ఆదర్శ వివాహమును గూర్చి నీకు ఎక్కడైనా చక్కటి ఉదహరణ కనబడుతుందా? అబ్రహాము -శారా, యాకోబు - లేయా / రాహేలు / బిల్హా / జిల్పా ;దావీదు - బత్షెబా ; సొలోమోను - 700 ? లేఖనాలలో ఉత్తమమైన వివాహమును గూర్చి మనము ఎక్కడ కనుగొనగలము? మోషే అనుమతించిన పరిత్యాగపత్రికను గూర్చి పరిసయ్యులు యేసును ప్రశ్నించినప్పుడు ఆయన ఈ విధంగా ఆద్ఘాటించాడు:

> 'సృజించినవాడు ఆదినుండి వారిని పురుషునిగాను స్త్రీనిగాను సృజించెననియు, ఇందు నిమిత్తము పురుషుడు తల్లిదండ్రులను విడిచి తన భార్యను హత్తుకొనును, వారిద్దరును ఏక శరీరముగా వుందురని చెప్పెననియు మీరు చదువలేదా? కాబట్టి వారికను ఇద్దరుకాక ఏకశరీరముగా ఉన్నారు గనుక దేవుడు జతపరచినవారిని మనుష్యుడు వేరుపరచకూడదని చెప్పెను'' (మత్తయి 19:4-8).

యేసు ఇంకను మాట్లాడుతూ....

> 'మీ హృదయ కాఠిన్యమును బట్టి మీ భార్యలను విడనాడ మోషే సెలవిచ్చెను, గాని ఆదినుండి అలాగా జరుగలేదు''

యేసు ఒకే పదాన్ని రెండుసార్లు సూచిస్తు వాడాడు. ఆదినుండి అనే ఈ మాట పతనావస్థకు చేరిన పాపపు ప్రపంచాన్ని జ్ఞాపకము చేస్తున్నది. పతానానికి ముందు దేవుడు చేసిన మొట్టమొదటి వివాహము ఆయన ప్రణాళికలో నుండి పుట్టుకొచ్చిన ఆదర్శ కుటుంబమని యేసు తెలియ చేస్తున్నాడు. కావున వారిద్దరి విషయములో దేవుని నిర్ణయాత్మక సంకల్పమును గూర్చి మనమ తప్పక ధ్యానించి తెలుసుకోకవాలి. వివిధరకాల అభిప్రాయాలు మన చుట్టూ తిరుగుతున్నాయి గనుక ఈ విషయాన్ని మన మనస్సులో బలముగా ధృఢపరచుకోవాలి.

**బిగ్గరగా కేకలు వేసే నాగదికత**

ఒకవేళ నీ సంస్కృతి అనేక శతాబ్ధాలు లేక వేలకొలది సంవత్సరాలకు ముందునుండి వుండవచ్చు. అక్కడున్న స్త్రీ పురుషుల హృదయాలలో దేవుని ప్రమేయంలేని సంప్రాదాయక సిద్ధాంతాలు బలముగా నాటుకొనిపోయి ఇక ఎన్నడూ కూడా మార్పుచెందనివిగా వుండవచ్చు. అందలి స్త్రీ పురుషులు విశ్వసించే ప్రసార మాధ్యమాలు, వినోద వేడుకలు, ఉన్నతవర్గ ఆదిపత్యం వంటివి నీపై సవాలు విసిరేవిగా వుండవచ్చు. ఆకస్మికముగా జరిగే మీలోని ఆ గొప్ప మార్పునుబట్టి స్త్రీ పురుషులు ఒకరినొకరు తృణీకరించుకునే అవకాశము కూడా వుంటుంది. దేవుని ప్రత్యక్షతయందు మీ సమాజము నైతిక విషయములోఒక చిరిగిపోయిన వస్త్రమువలె కనబడుతుంది. నీవు విడిచివచ్చిన బుద్ధిహీన సమాజము, వాస్తవికత లోపించిన సాంప్రదాయ సిద్ధాంతము నిన్ను మరలా వెనకకు లాగినను, కాలక్రమేణ నిరర్థకత్వము నిన్ను జయింపగోరినా, నీవు నడువలసిని మార్గము ఇదే అని సంస్కృతి నీపై అర్రులుచాచినా దేవుడు నిన్ను విడిచిపెట్టక నీకు సహాయంచేసి నడిపిస్తాడు. దేవునికి స్తోత్రం!

**యేసు బోధలోని విషయాలు**

దేవుడు మోషే కంటే గొప్ప అధికారము కలిగివున్నాడు. - దేవుని వాస్తవ ప్రణాళిక ముందుగా వచ్చినది, అది ఇంకను నిలిచేవున్నది.

దేవుడు నరులను స్రీనిగా పురుషునిగా చేసాడు. - ప్రతి నాగరికత దేవుని ప్రమాణములకు వ్యతిరేకించేవిగా వున్నాయి.

దేవుని ప్రణాళికలో ఐక్యత ఏకత్వము వున్నవి. - పరిత్యాగపత్రిక వంటి అభ్యాసాలు పాపమును బట్టి కలిగినవేగాని అవి దేవుని చిత్తములో లేవు.

పురుషుడు తన తల్లిని తండ్రిని విడువలెను. - స్త్రీలు వారి తల్లిదండ్రులను విడువలెనని వాక్యభాగము చెప్పుటలేదు.

**ముగింపు**

యేసువలె నీ దృష్టిని దేవుని ఉద్దేశముపైనే వుంచుకొనుము. స్త్రీ పురుషులిద్దరూ ఒకరి వెంట ఒకరు వుంటూ భుజం నుండి భజమునకు భారముమోస్తూ ఐక్యమత్యము కలిగి జీవించాలి. స్త్రీ పురుష లిద్దరూ ఒకరినొకరు ప్రేమించుకుంటు ఒకే బలాతిశయముతో జీవించాలి. దేవుడు వారికను గ్రహించిన సమాధానము, ఆధిపత్యము, గౌరవము, ఐక్యత, పవిత్రతను కలిసి అనుభవించాలి.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?